www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 4 డిసెంబర్ 2023
5
తిరుపతి



తిరుమలకు తుపాను ఎఫెక్ట్

తిరుమల: తిరుమల కొండపై మిచౌంగ్ తుపాను తీవ్ర ప్రభావం చూపుతోంది. గత రెండు రోజులుగా వర్షం, చలితో భక్తులు తల్లడిల్లిపోతున్నారు. గదుల నుంచి బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు చలి, మరోవైపు గాలి తీవ్రతకు నానిన చెట్లు ఎక్కడ పైన పడతాయని భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. టిటిడి భక్తులు తగిన జాగ్రత్తలు పాటించాలి కోరింది. ఘాట్ రోడ్డులోని మలుపులు వద్ద పొగ మంచుతో వాహనాలు కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని, జాగ్రత్తగా వాహనాలు నడపాలని టిటిడి డ్రైవర్లకు సూచించింది.

వణికిస్తున్న మిచౌంగ్

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఏర్పేడులో గోడకూలి బాలుడు మృతి
- తొట్టంబేడులో నీట మునిగిన వరి పంటలు
- పొంగి పొర్లిన వాగులు, వంకలు
- పలు గ్రామాలకు రాకపోకలు బంద్
- దొరవారిసత్రంలో 141.8 మి.మి వర్షపాతం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

మిచౌంగ్ తుపాను తూర్పు మండలాలను వణికిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల ధాటికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్న పరిస్థితి నెలకొంది. శ్రీకాళహస్తిలో అత్యధికంగా 128.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. భారీ వర్షానికి పూరింటి గోడ కూలి తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం చిందేపల్లి యానాది కాలనీలో ఆదివారం తెల్లవారుజామున నాలుగేళ్ల బాలుడు యశ్వంత్ దుర్మరణం చెందాడు. తొట్టంబేడు, శ్రీకాళహస్తి, ఏర్పేడు, కేవీబీపురం, బుచ్చినాయుడు కండ్రిగ, పెళ్లకూరు, నాయుడుపేట మండలాల్లో పది వేల ఎకరాల్లో వరి పంటలు నీట మునిగాయి. వరద నీటి ఉధతికి చాలా గ్రామాల్లో కాజ్ వేల పైకి నీరు ఉప్పొంగి ప్రవహిస్తోంది. కెవీబీపురం మండలం కోవనూరు సమీపంలో శ్రీకాళహస్తి- పిచ్చాటూరు మార్గంలో ఉన్న వాగు ప్రమాద స్థాయిలో ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అవతల వైపు ఉన్న సుమారు 40గ్రామాలకు శ్రీకాళహస్తి పట్టణంతో సంబంధాలు తెగిపోయాయి. అదేవిధంగా శ్రీకాళహస్తి- కాళంగి మార్గంలో ఉన్న చిట్టత్తూరు వాగు ప్రమాదస్థాయిని దాటి ప్రవహిస్తుండడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసులను నిలిపేశారు. దీంతో అవతలి వైపు ఉన్న సుమారు 20 గ్రామాల ప్రజలకు శ్రీకాళహస్తి పట్టణంతో సంబంధాలు తెగిపోవడంతో అత్యవసర వైద్యానికి, నిత్యావసర సరుకులకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా కారాకొల్లు, పోడవరం వాగులు వరద నీటి ఉధతికి ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో అక్కడా అదే పరిస్థితి నెలకొంది. ప్రమాదకర వాగుల వద్ద రెవెన్యూ, పోలీస్ అధికారులు భద్రతను ఏర్పాటు చేసి వాగుల వద్ద ఎవరూ ప్రయాణాలు చేయకుండా ఆంక్షలు విధించారు. మిచౌంగ్ తుపాను ధాటికి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జలాశయాలు, చెరువులకు క్రమంగా భారీగా నీరు చేరుకుంటోంది. మరో రెండు రోజులపాటు తుఫాను ప్రభావం ఉన్న నేపథ్యంలో భారీగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో 80 శాతం మేర నిండిన చెరువులు కురిసే వర్షాలకు నీటి నిల్వలు ప్రమాదకరస్థాయికి చేరి గండ్లు పడే అవకాశాలు ఉన్నాయంటూ ఇరిగేషన్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తరచూ గండ్లు పడే చెరువుల వద్దకు వెళ్లి ఇరిగేషన్ అధికారులు పరిశీలిస్తున్నారు. అప్రమత్తంగా ఉండాలంటూ రైతులను సమాయత్తం చేస్తున్నారు.

జలాశయాలకు జలకళ..

కరువు తప్పదనుకున్న తరుణంలో మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో జలాశయాలు క్రమంగా జలకళను సంతరించుకుంటున్నాయి. కేవీబీపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌కు వరద నీటి తాకిడి పెరగడంతో అధికారులు ఐదు గేట్లను ఎత్తివేసి 4200 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. అదేవిధంగా మల్లిమడుగు రిజర్వాయర్ కూడా భారీగా వరద నీరు చేరుతుండడంతో నీటిని బయటకు వదిలేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

పరవళ్లు తొక్కుతున్న స్వర్ణమ్మ

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డున ప్రవహించే స్వర్ణముఖి నది పరవళ్లు తొక్కుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తూర్పు మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది. ఈ వర్షంతో వరద నీరు స్వర్ణముఖి నదిలోకి భారీగా చేరుతోంది. ఇక చంద్రగిరి, తిరుపతి, రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి ప్రాంతాల నుంచి స్వర్ణముఖి నది లోనికి వర్షపు నీరు వస్తోంది. ఇలా వర్షపు నీరు భారీగా వస్తుండటంతో స్వర్ణమ్మ నిండుకుండలా సముద్రపు వైపు పరుగులు తీస్తోంది. ముఖ్యంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయ సమీపంలో స్వర్ణమ్మ ఇరగట్లను తాకుతూ జోరుగా ప్రవహిస్తుండటంతో ముక్కంటి భక్తులతో పాటు శ్రీకాళహస్తి వాసులకు కనువిందు చేస్తోంది.

జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధం : కలెక్టర్

తిరుపతి టౌన్: మిచౌంగ్ తుపాను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి తెలిపారు. సచివాలయ, గ్రామ, మండల, మునిసిపల్ స్థాయిలోని అధికారులందరూ పనిచేసే చోటే అందుబాటులో ఉండాలి కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలి, నిర్లక్ష్యం తగదు పేర్కొన్నారు. ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు అని, ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పాత మట్టి మిద్దెలు, పూరి గుడిసెలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలింపుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పదిరోజుల్లో ప్రసవం కానున్న గర్భిణులను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం కొరకు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా ఇళ్లలోకి నీరు ప్రవేశిస్తే ఆ కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రధాన చెరువుల వద్ద పర్యవేక్షణకు అధికారులను నియమించడం జరిగిందని, ప్రమాదకరంగా నీరు ప్రవహించే కల్వర్టుల వద్ద వాహనాల రాకపోకలను నియంత్రించాలి కోరారు. రెవెన్యూ డివిజన్లలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీకాళహస్తి- 97041 61120, సూళ్లూరుపేట 94907 39223, గూడూరు 08624 252807, తిరుపతి 94910 77012.

చెరువులను పరిశీలించిన జేసి

తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె.బాలాజీ ఆదివారం చిల్లకూరు, కోట, వాకాడు, గ్రామాలల్లోని చెరువులను పరిశీలించారు. అలాగే రేషన్ పంపిణీ పరిశీలించారు. తుపాను దృష్ట్యా ఎక్కడా రేషన్ పంపిణీ ఆపడానికి లేదని, తహశీల్దార్లు అందరూ రేషన్ పంపిణీ సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.

తిరుపతి లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

తిరుపతి నగరంలో ఏకధాటిగా కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ముఖ్యంగా కొరమీనుగుంట, కరకంబాడీ రోడ్డు, బస్టాండ్ ప్రాంతాలు, పార్వతీపు, లక్ష్మీపురం సర్కిల్ ప్రాంతాలు, ఎస్పిడిసియల్ పక్కనున్న లోతట్టు ప్రాంతాలను, కుంటలు కలిగిన ప్రాంతాలను పరిశీలించారు. తుపాను దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే గుర్తించిన పది లోతట్టు ప్రాంతాల్లో నీరు వీధుల్లోకి, కొన్ని ఇండ్లలోకి

రావడాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్, ఆ ప్రాంతాల ప్రజలను దగ్గర్లోని పునరావాస కేంద్రాలకు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు తరలించి వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను, ఆహార పదార్థాలను అందించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కాలువల్లోని వ్యర్థాలను, రహదారులపై పడుతున్న చెట్టు కొమ్మలను, చెత్త దిబ్బలను ఎప్పటికప్పుడు తొలగించాలని, అవసరమైన పక్షంలో చెత్తను తరలించేందుకు మరిన్ని వాహనాలను తెప్పించేందుకు సిద్దంగా ఉండాలన్నారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్లు, అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎస్ఈ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డీఈలు, ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సహాయక చర్యల్లో నిమగ్నమవ్వండి: ఎమ్మెల్యే కోనేటి

పిచ్చాటూరు: తుపాను సహాయక చర్యల్లో అధికారులు నిమగ్నమవ్వాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం దివ్యాంగుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిచ్చాటూరు వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ తుపాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అరనియార్ నీటిమట్టం గణనీయంగా పెరుగుతుందని, ఈ ఏడాది సైతం పూర్తిస్థాయిలో నిండే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టు నుండి అధిక నీటిని విడుదల చేసే సమయంలో ఇరిగేషన్‌శాఖ నిబంధనల మేరకు గేట్ల వద్ద సైరన్ మోగించి, నది పరివాహక ప్రాంత ప్రజలకు సమాచారం చేరవేసి గేట్లు తెరవాలన్నారు. గ్రామస్థాయి అధికారులు గ్రామంలోనే ఉంటూ వరద నీటి వల్ల ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే మండల కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు, తహశీల్దారు, ఎంపీడీఓ లకు సమాచారం చేరవేస్తే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపడతారన్నారు. వేరుశనగ, ఉద్దులు, వరి వంటి పంటలు వేసిన రైతులకు ఈ భారీ వర్షాల వల్ల తీవ్రనష్టం వాటిల్లిందని, వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

తుపానులో గిరిజనుల అవస్థలు

కెవిబిపురం: మండలంలోని ఆదరం గిరిజన కాలనీలో సుమారు 30 కుటుంబాలు నివాసముంటున్నాయి. వారికి పక్కాఇల్లు మంజురు చేయకపోవడంతో మట్టితో కట్టిన పూరిగుడిసెల్లోనే జీవిస్తున్నారు. తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు కాలనీలోని సుబ్రహ్మణ్యం, రత్నమ్మ, మురగమ్మలు నివాసం ఉంటున్న ఇంటి గోడలు కూలిపోయాయి. అలాగే కోటమంగాపురం గ్రామంలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. తహశీల్దార్ శ్రీదేవి గ్రామాల్లోని వీఆర్వోలతో మాట్లాడి అప్రమత్తం చేశారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

మంగళంలో మునిగిన ఇళ్లు

తిరుపతి (మంగళం): మిచౌంగ్ తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలకు మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ కేబీఆర్ నగర్ పూర్తిగా నీట మునిగింది. సహాయక చర్యల ఏర్పాటులో భాగంగా ఈవో రాజేష్, పంచాయతీ వైసీపీ బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు సిబ్బందితో కలిసి కెబిఆర్ నగర్లో చిక్కుకున్న ప్రజలను సురక్షితంగా ట్రాక్టర్ సహాయంతో తిరుమలనగర్ గ్రామ సచివాలయ ప్రాంగణంలోని పునరావాస కేంద్రానికి 23 మందిని తరలించారు. అలాగే కెబిఆర్‌నగర్‌లో మరో 10మంది తమ బంధువుల ఇళ్లకు వెళ్లేందుకు సుముఖత చూపడంతో వారికి తగిన ఏర్పాట్లు చేశారు. పునరావాస కేంద్రంలో ఉన్న వారికి కేబీఆర్ నగర్లో పూర్తిగా నీరు వెళ్లేంతవరకు పునరావాస కేంద్రంలోనే బస ఆహార ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పునరాసవాస కేంద్రంలో చంటిబిడ్డతో అవస్థలు

మండల అధికార యంత్రాంగం అప్రమత్తం

దొరవారిసత్రం: మండలంలో మిచౌంగ్ తుపాను ప్రభావంతో నష్టం వాటిల్లే గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తహశీల్దార్ గోపీనాథ్ రెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో రఘురామయ్య తెలిపారు. ఆదివారం తహశీల్దారు పోలీసు సిబ్బంది సమస్యాత్మక, లోతట్టు ప్రాంత గ్రామాలను పరిశీలించారు. వెదురుపట్టు గ్రామానికి వెళ్లే రోడ్డు, తనియాలి, కట్టుపల్లి, సింగనాలతూరు, మీజూరు, కారికాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. చెరువు కట్టలు వాటి పటిష్టతను పరిశీలించి చెరువు కట్టలు తెగకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడ ప్రాణనష్టం, పశు సంపద నష్టం లేకుండా వీఆర్వోలు తగుచర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కాళంగి నది ఉధృతంగా ప్రవహిస్తోందని లెవెల్ బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

జిల్లాలో భారీ వర్షాలు

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నిండుతున్న చెరువులు, డ్యాంలు
- పెరుగుతున్న నీటిమట్టం

తిరుపతి టౌన్: తిరుపతి జిల్లాలో ఆదివారం ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. జిల్లాలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. తిరుపతి జిల్లాలో అత్యధికంగా దొరవారిసత్రంలో అత్యధికంగా 141.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. తిరుపతి జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల దొరవారి సత్రం మండలంలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 141.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు జిల్లా గణాంకల అధికారి పేర్కొన్నారు. పెళ్లకూరు మండలం 133. 0, వాకాడు 112.2, బిఎన్ కండ్రిగ 108.8, చిట్టమూరు 99.6, నాయుడుపేట 95.6, కేవీబీ పురం 95.2, వరదయ్యపాలెం 86.4, తడ 76.4, కోట 74.0, సూళ్లూరుపేట 70.6, శ్రీకాళహస్తి 62.8, నారాయణవనం 60.6, ఓజలి 60.4, తొట్టంబేడు 60.0, వడమాలపేట 53.2, పుత్తూరు 53.2, సత్యవేడు 44.6, ఏర్పేడు 40.0, రేణిగుంట 38.0, పిచ్చాటూరు 37.2, గూడూరు 36.4, రామచంద్రపురం 35.4, తిరుపతి రూరల్ 30.4, చిల్లకూరు 29.8, దక్కిలి 28.8, బాలయ్యపల్లి 28.4, నాగలాపురం 27.4, వెంకటగిరి 26.4, తిరుపతి అర్బన్ 19.4, చంద్రగిరి 17.0, ఎర్రావారిపాలెం 10.2, పాకాల 8.8, చిన్నగొట్టికల్లు 8.0 వర్షపాతం నమోదు కాగా తిరుపతి జిల్లా మొత్తం 1909.2 వర్షపాతం నమోదైనట్లు పేర్కొన్నారు.

వర్షపు నీటిని మోటర్‌తో తొలగింపు

కోట: మండలంలో తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యానగర్‌లోని చాలా ఇళ్లలోకి వర్షపు నీరు చేయింది. దీంతో ఓ ఇంటి యజమాని బకెట్స్‌తో వర్షపు నీటిని తొలగించి విసుగు చెంది ఏకంగా మోటర్ సాయంతో ఇంటిలోని వర్షపు నీటిని తొలగించారు.

నీటమునిగిన విద్యుత్ కార్యాలయం, పశు వైద్యాశాల

మండలంలోని విద్యానగర్‌లో ఉన్న పశు వైద్యశాల, విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వర్షపునీటితో మునిగింది. తుపాను నేపథ్యంలో తరచూ కరెంట్ సమస్యలు వస్తుంటాయని, ఇటువంటి సమయంలో సబ్‌స్టేషన్‌లో వర్షపునీరు చేయడంతో కష్టంగా ఉంటుందని ఏడీఈ వరప్రసాద్ రెడ్డి తెలిపారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు విద్యుత్‌శాఖ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

సహాయక చర్యలు ముమ్మరం చేయండి : సిపిఎం

తిరుపతి టౌన్: తిరుపతి జిల్లాలో గత మూడు రోజుల నుంచి మిచౌంగ్ తుపాను ప్రభావంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ పనిచేయక ఎవరికి చెప్పాలో తెలీక అవస్థలు పడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓజిలి మండలం కుందాం గ్రామంలోని గిరిజనులు, వడమాలపేట మండలంలోని ఎస్‌బిఆర్ పురం ఎస్సీలు తుపాన్ కారణంగా నీట మునిగిన ఇళ్లలో ఉండలేక ఎక్కడి వెళ్లాలో తెలీక ఇబ్బందులు పడుతున్నారని, ఏర్పేడు మండలంలోని చిందేపల్లిలో ఎస్టీ బాలుడు గోడకూలి చనిపోయాడని, శ్రీకాళహస్తి ప్రాంతంలో ఒక మహిళ వరద ఉధతిలో కొట్టుకుపోయి చనిపోయిందని, వీరి కుటుంబాలను ఆదుకోవడానికి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే వాగులు, వంకలు ఉధతంగా ప్రవహించడం, చెరువులు నిండిపోవడం వల్ల ప్రమాద సూచనలు కనిపిస్తున్నాయన్నారు. ఎస్టీ, ఎస్సీ కాలనీ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించాలన్నారు. రాబోవు రెండు రోజుల్లో తీవ్రమైన తుపాను ప్రభావం ఉన్న కారణంగా మరింత అప్రమత్తంగా అన్ని రకాల శాఖల అధికారులు ఉండాలని సిపిఎం కోరుతున్నదన్నారు.

నీటమునిగిన కాలనీని సందర్శించిన సిపిఎం బృందం

నాయుడుపేట : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి నాయుడుపేట చుట్టుపక్కల గ్రామాలన్నీ చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరుకోవడంతో ప్రజల జీవం ఇబ్బందికరంగా మారింది. ఆదివారం మండలంలోని బట్టివిడత గిరిజన కాలనీలో తుపాను కారణంగా నీటమునిగిన కాలనీని సందర్శించి స్థానికులను సిపిఎం బందం పరామర్శించడం జరిగింది. సిపిఎం నాయకులు ముకుంద, చంద్రకళ మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా సమస్యలను తెలిపి జెసిబితో కాలువ తీసి కాలనీలో ఇబ్బందిలేకుండా చేశారు. అలాగే గిరిజన కాలనీలోని ఇళ్లలో అధికశాతం వర్షపు నీరు చేరి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి అవసరమైన తాగునీరు, ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

చెరువులకు జలకళ- రైతుల్లో ఆనందం

వెంకటగిరి: గత వారం రోజులగా కురుస్తున్న వర్షాలకు వెంకటగిరి మండల పరిధిలోని చెలికంపాడ చెరువు, అమ్మపాలెం, పాపమాంబాపురం, చెరువులకు జలకళ వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు వరి నారులు పోసి వ్యవసాయానికి సాగు నీళ్లు లేక ఎదురుచూస్తున్న తరుణంలో మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో వర్షాలు పడి చెరువుల్లో నీళ్లు రావడంతో రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకానొక సమయంలో పోసిన నార్లు వదిలేసుకోవాలని బాధతో ఉన్న రైతులు ఇప్పుడు నారు సరిపోదేమో అంటూ ఆలోచన పడ్డారు. వెంకటగిరి ప్రాంతంలో 105 చెరువులో 50 శాతం నీళ్లు రావడంతో రైతులు కరువు నుండి బయటపడినట్లే అని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

గోడకూలి బాలుడు మృతి

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లి ఎస్టికాలనీలో నివసిస్తున్న శ్రీను, కావేరి దంపతుల కుమారుడు యశ్వంత్ (4) గోడ కూలి మరణించాడు. తుపాను వల్ల కురిసిన వర్షాలకు పూరి గుడిసె గోడ పడిపోవడంతో బాలుడి తలకు తీవ్రగాయమైంది. వెంటనే తల్లిదండ్రులు స్థానికులు శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు అయితే అప్పటికే బాలుడు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. బాలుడి మృతితో ఆకుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. మండలంలోని పాతవీరాపురం నుంచి మోదుగులపాలెంకు మధ్య ఉన్న సర్వర్ణముఖి నది ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ఎవరూ బ్రిడ్జిని దాటకుండా అధికారులు గస్తీ ఏర్పాటు చేశారు.

విద్యుత్ షాక్‌తో కూరగాయల వ్యాపారి మృతి

పిచ్చాటూరు: పిచ్చాటూరు- శ్రీకాళహస్తి కూడలిలో పార్తిబన్ (40) కూరగాయల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. శనివారం రాత్రి వ్యాపారం మిగించుకుని షాప్ షటర్ మూయడానికి లాగాడు అయితే వర్షాలకు గోడలు, షటర్ నానిఉండటం కరెంటు వైరు షటర్‌కు తగలడంతో పార్తిబన్ కరెంట్ షాక్‌తో అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికులు గుర్తించి పుత్తూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య శాంతి, కుమారుడు యువరాజు, కుమార్తె లావణ ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

జనవరి 5న తుది ఓటరు జాబితా: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జనవరి 5న ఎన్నికల కమీషన్ చేత ఆమోదించబడి వచ్చే ఓటరు తుది జాబితా పక్కాగా ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా ఉండాలని తిరుపతి ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శని, ఆదివారం రోజుల్లో ప్రజల కోసం పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రత్యేకఓటరు శిబిరాలను ఆదివారం కమిషనర్ పరిశీలించారు. తిరుపతి జగన్మాత హైస్కూల్ పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ శిబిరంలో ఓటరు నమోదు సూపర్వైజర్, మునిసిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ కెఎల్.వర్మకు కమీషనర్ సూచనలు జారీచేస్తూ ముసాయిదా ఓటర్ లిస్టుపై బూత్ లెవల్ ఆఫీసర్స్‌తోబాటు సూపర్వైర్లు క్షుణ్ణంగా పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. 10కి మించి కలిగి వున్న డోర్ నంబర్లు మీపరిధిలో ఏమైనా వుంటె మరోసారి వాటిపై పూర్తిగా దష్టి సారించి, ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా పరిశీలించి తుది నిర్ణయానికి రావాలన్నారు. ఇప్పుడున్న ముసాయిదా ఓటర్ లిస్టులో తమ పేరు లేదని ఎవరైనా అడిగితే వెంటనే వారి వివరాలు తీసుకొని నమోదు చేయించాలని, ఇప్పుడున్న లిస్టులోని వారు ఎవరైన మతి చెంది ఉంటే వారి కుటుంబసభ్యుల నుంచి డెత్ సర్టిఫికెట్ తీసుకొని తొలగించేందుకు ధరఖాస్తు చేయించాలన్నారు. అదేవిధంగా గుర్తింపు కల్గిన జాతీయ రాజకీయ పార్టీల ప్రతినిధులుగా వుండే బూత్ లెవెల్ ఏజెంట్ల పిర్యాధులను పరిగణలోకి తీసుకొని విచారించాలని, కొత్త ఓటర్ల నమోదు వివరాలు, తొలగిస్తున్న మతి చెందిన వారి వివరాలు బిఎల్ఏలకు తెలియజేయాలని, ఎలాంటి తప్పులకు తావులేకుండా ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

సంస్కరణల పేరుతో వినాశకర విధానాలు

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాలకులు సంస్కరణల పేరుతో విద్యారంగంలో వినాశకర విధానాలు అమలు చేస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మొజు శ్రీనివాసరావు ఆరోపించారు. ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కొమ్మొజూ శ్రీనివాస రావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యావిధానం అమలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 117 వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలలో మూసివేతకు గురయ్యాయని, 11వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ మాసంలో ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని, అప్పటినుండి క్యాడర్ స్ట్రెంత్ ఆప్డేషన్ పేరుతో 250మంది ఉపాధ్యాయులకు ఐదు మాసాలుగా జీతాల చెల్లింపులు లేవన్నారు. డిసెంబర్ 9,10 తేదీలలో ఏలూరు జిల్లాలో యుటిఎఫ్ 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయని ఈ సమావేశాలలో విద్యారంగంలో పాలకులు చేపట్టిన సంస్కరణలపై చర్చిస్తామన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై మాట తప్పి జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ అమలు కోసం కౌన్సిల్ సమావేశాల్లో పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా కార్యాచరణ రూపొందించి పోరుబాటుకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించామని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించడంతోపాటు సామాజిక అభివద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్రరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నేతలు, అధికారులు అందరూ కలిసి సమిష్టి కషి చేసి మంచి అభివద్ధి చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతి రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సోమశేఖర నాయుడు, జీవి.రమణ, గౌరవ అధ్యక్షులు సుధాకర రెడ్డి, సహాధ్యక్షులు పిఆర్.మునిరత్నం, రెహానా బేగం, కోశాధికారి ప్రసన్న కుమార్, నాయకులు జగన్ మోహన్‌రెడ్డి, కష్ణమూర్తి, రెడ్డప్ప నాయుడు, గాలి సురేష్ , దక్షిణా మూర్తి, ఎస్‌పి బాషా, దీనావతి, సిపి ప్రకాష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు వాడ గంగరాజు పాల్గొన్నారు.

నెరవేరని జగనన్న హామీ !

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : ఈనాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆనాడు వెంకటగిరి ఓదార్పు యాత్రలో ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని వీరమాతల గుడి వద్ద కాలనీవాసులు ప్రజాశక్తికి వివరించారు. వెంకటగిరి కైవల్య నది ఒడ్డున ఉన్న ఆ కాలనీ వాసులు వరదలో సెంటర్లు లోడుకుని నీళ్ల తాగనివ్వటి నుండి తమ అమ్మమ్మ తాతల ఇక్కడే నివసిస్తున్నారని తాము అనాటి నుండి ఇక్కడే నివసిస్తున్నామని తాగునీటి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం లో హ్యాండ్ బోరు, టిడిపి ప్రభుత్వంలో సిమెంట్ రోడ్డు వేసి ఏర్పాటు చేసినట్లు అక్కడ నివసిస్తున్న రాయాల రవి తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం వచ్చిన తుపానుకు తమ గుడిసెల్లోకి నీళ్లు వచ్చేసి రోడ్లపై ఉంటే వెంకటగిరి కి ఓదార్పు యాత్రకు వచ్చిన జగన్మోహన్ రెడ్డి తమ దగ్గరకొచ్చి ఇంటి స్థలాలు ఇల్లు ఇస్తానని మాటిచ్చారని కాని ఆయన ఓటేశాం.. గెలిచారు. ఆయన ఈ గుడిసెల్లోనే ఉన్నామని తమకు ఎవరు ఇంటి స్థలాలు గాని ఇల్లు గాని ఇవ్వలేదని మహిళలు వాపోయారు. ఇప్పుడు తుపానుకు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ అధికారులు వచ్చి తెలిపారు. తప్ప ఇకనుండి తమకు సురక్షితమైన ప్రాంతం లో ఇంటి స్థలాలు ఇల్లు ఇచ్చి మౌలిక వసతులు కల్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారిన ఎంతోమంది రాజకీయ నాయకులు వచ్చినా తమ పరిస్థితులు సమస్యలు పరిష్కరించడం లేదని ఓట్లు కోసమే వచ్చి వెళుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

గుంతల రోడ్డులో.. గుండెలు ఆగిపోతున్నాయి!

- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు
- ప్రమాదాలకు నిలయంగా పచ్చికాపలం రోడ్డు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: ఆ రోడ్డో ప్రయాణం చేయాలంటే గుండెలు ఆగిపోతాయి. ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనని వాహనచోదకులు ప్రాణాలు చేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు. ఆ రోడ్డు ఎక్కడో కాదు తిరుపతి- పచ్చికాపలం రోడ్డు మార్గంలో రామచంద్రాపురం) రోడ్డు ఈ మార్గంలో ప్రయాణించే టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు ఉన్నట్లుండి కంకర, మట్టి, ఇసుక, కాని రాళ్లు (పునాదిరాళ్లు) లోటు వేసుకొని నడుపుతున్నారు. ఫలితంగా ఆ రోడ్డు పూర్తిగా గుంతల మయం అయ్యింది.

రామచంద్రపురం మండలం, సి. రామాపురం గ్రామ ప్రవేశములో బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందున్న రహదారిపై భారీగా గుంతలతో ఏర్పడడంతో రెండు రోజుల క్రితం ఓ ఆటో బోల్తా పడింది. దీంతో వాహనం స్వల్పంగా దెబ్బతింది. ఆటోలో రవాణా చేస్తున్న వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి.

కార్వేటి నగరం, వెదురు కుప్పం మండలాల ప్రాంతాలైన పచ్చికాపలం, గాదంకి, బ్రాహ్మణపల్లి ప్రాంతాల నుంచి టిప్పర్లు, లారీలు కంకరు లోడ్ చేసుకుని అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇటీవల రాయలచెరువు పేట వద్ద ప్రమాదానికి గురై నవ వధువు మృతి చెందడం జరిగింది. తిరుపతి- పచ్చికాపలం రోడ్డు ఎక్కువ గుంతల మయం కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

గుంతల మయమైన ఈ రహదారిని మరమ్మతు చేయడానికి రోడ్డు భవనాల శాఖ అధికారులు కనీసం పట్టించుకోవడంలేదని, ఈ గుంతల రోడ్డులో ఎలా వాహనాలలో ప్రయాణం చేయాలో అర్థం కాక వాహన చోదకులు నానా కష్టాలు పడుతున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక నియోజకవర్గ ప్రజా ప్రతినిధి స్పందించి రోడ్లను మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రవాణా సౌకర్యాలు బాగుండాలి. కాని తిరుపతికి అతి సమీపంలో ఉన్న తిరుపతి - పచ్చికాపలం రోడ్డు భారీగా గుంతల మయం కావడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ రోడ్డు మార్గంలో వాహన చోదకులు ప్రయాణించాలంటే ప్రాణాలను గుండెల్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. రాయల చెరువు - అనుపల్లి రహదారి పూర్తిగా గుంతలమయమైపోయి ప్రయాణించడానికి చాలా కష్టంగా ఉందని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డు మార్గాలను ప్రభుత్వం మరమ్మతు చేయలేకపోయినా కనీసం స్థానిక ప్రజలు, పోలీసులు, విద్యార్థులు శ్రమదానంతో రోడ్లలోని గోంతలను మట్టితో పూడ్చి మరమ్మతులు చేసే బాగుంటుందని చాలామంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 'శ్రమదానం ద్వారా మన రోడ్లను మనం బాగు చేసుకుందాం...మన ప్రాణాలను కాపాడుకుందాం...' అంటూ కొన్ని గ్రామాల ప్రజలు పిలుపునిస్తున్నారు.

పాలకులు రోడ్ల అభివృద్ధిపై పట్టించుకోకపోవడంతో 'మా రోడ్లకు ఇదేమి ఖర్మ' అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ గుంతల మయమైన రోడ్లలో వాహన చోదకులు ప్రయాణం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో గతంలో ప్రయాణం చేయడం చాలా సులభతరంగా ఉండేది. ఇప్పుడు ప్రయాణం చేయాలంటే గంటల కొద్ది సమయం పడు తోందని, వాహనాలు కూడా రిపేర్లకు గురవుతున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలచిపోవడంతో వాహన చోదకులకు గుంతలు తెలియక వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న వాహన చోదకులు ఈ రోడ్డు మార్గంలో గుంతలను పూడ్చి మా ప్రాణాలను కాపాడండి మహా ప్రభూ..' అంటూ అటు ప్రభుత్వాన్ని, అధికారులను, ఇటు ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు. ఇకనైనా నియోజకవర్గ ప్రజా ప్రతినిధి, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్లను మరమ్మతు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ముంపు ప్రాంతాల పరిశీలన

ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టిన సర్పంచ్ నగేశం

ప్రజాశక్తి -రేణిగుంట : మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలో వాగు లు వంకలు పొంగి పొర్లు తున్నాయి. ఆదివారం తుపాన్ ప్రభా వం వల్ల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి వర్షపు నీరు ఇళ్లలోకి దూసు కొచ్చాయి. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పట్టణంలో వర్షపు నీటితో వీధులు, రోడ్లు జలమయ మయ్యాయి. కరెంట్ స్తంభాలు కూలిపోయి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. భగత్ సింగ్ కాలనీ వద్ద వంక ఉధృతంగా ప్రవహించి ఆ ప్రాంతం జలమయం అయింది. రేణిగుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ నగేశం తెల్లవారుజాము నుంచి పంచాయతీ పరిధిలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు. ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ జెసిబి సాయంతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సైనికుడిలా సర్పంచ్ సేవ లందిస్తున్నారు. సర్పంచ్‌తో పాటు వైసిపి ముస్లిం నాయకులు షబ్బీర్ అహ్మద్, వార్డు మెంబరు ఈశ్వరి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తెగిపడి గేదె మృతి

ప్రజాశక్తి- వరదయ్యపాలెం తుపాను ప్రభావంతో నిర్విరామంగా కురుస్తున్న వర్షాలు, ఈదురు గాలులు కారణంగా ఆదివారం విద్యుత్ వైర్లు తెగిపడి గేదె మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.

పెద్ద పాండూరుకు చెందిన షేక్ మాబు కుటుంబం, గేదెలపై ఆధారపడి పాలను విక్రయిస్తూ జీవనం సాగిస్తోంది. తుపాన్ ప్రభావంతో ఈదురు గాలులు , భారీ వర్షాల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపడి గేదె మృత్యువాత పడింది. ఎంతో కష్టపడి రూ.70 వేలు వెచ్చించి, గేదెను కొనుగోలు చేశామని, తమకు జీవనాధారం లేకుండా పోయిందని భాదిత మహిళా పాడిరైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో విద్యుత్ వైర్లకు శాశ్వత మరమ్మతులు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- కెవిబిపురం: శ్రీకాళహస్తి –పిచ్చాటూరు రోడ్డు మార్గంలో కెవిబి పురం మండలంలోని కోవనూరు సమీపంలో కాజు వేపై ఉధృతంగా నీరు ప్రవహిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారు.

ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా తహశీల్దారు శ్రీదేవి ఆదేశాల మేరకు వర్షం సైతం లెక్కచేయకుండా ఏఎస్ఓ మల్లి కోవనూరు కాజు వే నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. ఈ మార్గంలో ఎవరూ వెళ్లకూడదని ప్రయాణికులకు సూచించారు. అనంతరం అంజూరు చెరువు ప్రమాదకర స్థితిలో ఉండడంతో ఆ చెరువును పరిశీలించి గ్రామస్తులులకు సూచనలు ఇచ్చి నిండిన చెరువు కలుజు తీయించారు. కలుజు ఉధృతంగా ప్రవహిస్తోందని ఎవరూ వెళ్లకూడదని తెలిపారు. కాళంగి రిజర్వాయర్ ను పరిశీలించి సంబంధిత ఏ ఈ తో మాట్లాడి నీటి శాతం ఎంత చేరింది? కనుక్కొని ప్రమాద కరమైన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే తహశీల్దారుకు తెలపాలన్నారు. గ్రామస్తులతో మాట్లాడి కాళంగి రిజర్వాయర్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

పేదలకు సేవలు అందించడంలోనే సంతృప్తి

- జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మహేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : పేద ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి వుందని జగనన్న సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, వైసిపి సీనియర్ నాయకులు ఊటుకూరు మహేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు మండల పరిధిలోని నెల్లూరు గిరిజన కాలనీలో 50 గిరిజన కుటుంబాలకు వారి వారి ఇంటి వద్దకు వెళ్లి తుపాను దృష్ట్యా వారి స్థితిగతులను తెలుసుకొని దుప్పట్లు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకొని జగనన్న సేవా సమితి పేరుతో ప్రజల సేవచేసేందుకు ముందుకు వచ్చామన్నారు. ఇందులో భాగంగా మండల ప్రాంతాలలో ప్రజలు వర్షాభావం చలితో ఇబ్బందులు పడు తున్న తరుణంలో మొదట గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందించడం సంతోషదా యక మన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సేవా సమితి సభ్యులు వైసిపి నాయకులు రాజేష్, సుధ, వెంకటేష్, శీనయ్య, సోము పాల్గొన్నారు.

పిల్లలను బయటకు పంపొద్దు: ఎస్ఐ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: తుపాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మూడు రోజుల పాటు తల్లిదండ్రులు తమ పిల్లల్ని బయటకి పంపొద్దని వాగులు, వంకలు, కాలువలు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు ఇంటికే పరిమితం కావాలని శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్యపాలెం మార్గంలో వాగుల ఉధృతికి రాకపోకలు స్తంభించిన కారణంగా ఆ గ్రామీణప్రాంత ప్రజలు ప్రయాణం చేయద్దని ఎస్ఐ వెంకటనరసింహం తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో తుపాన్ ప్రభావం కారణంగా ఎస్ఐ వెంకట నరసింహం వరద ప్రభావ ప్రాంతాలలో పర్యటించి వరద తీవ్రతను పరిశీలించారు. ప్రమాదకర వాగుల వద్ద రాకపోకలకు అడ్డుగా కంచె ఏర్పాటు చేశారు. తిరుపతి, శ్రీకాళహస్తి, వరదయ్యపాలెం బుచ్చినాయుడు కండ్రిగ, సత్యవేడు మార్గంలో వాగుల ఉధృతికి వాహన రాకపోకలు స్తంభించినందున ఆ గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రయాణం చేయవద్దని ఎస్పై పిలుపు నిచ్చారు. పలు గ్రామాల్లో వాగులు వంకలు కాలువలు పొంగిపొర్లుతున్న కారణంగా ప్రజలు ఇంటికే పరిమితం కావాలని ఎస్పై కోరారు. తల్లిదండ్రులు మూడు రోజుల పాటు తమ పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అవసర పరిస్థితుల్లో ఫోన్ నెంబరు 91944090072534ను సంప్రదించాలన్నారు.

తుపాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు భార్గవి తెలిపారు. మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు, ఆర్ఐ లు సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని తెలిపారు భారీ వర్షం కురిసిన ఆస్తి నష్టం ప్రాణం నష్టం కలగ కుండా చార్యలు తీసుకున్నామన్నారు. సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు వారి వారి కార్యాలయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి, విద్యుత్ సౌకర్యం సకాలంలో అందేలా చూడాలన్నారు. పారిశుధ్య కార్యక్రమం నిర్వహించాలని ఆమె తెలిపారు.

బాలుని కుటుంబానికి ఆర్థిక సాయం

బాలుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రగతి డైరెక్టర్ రమణ

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టి కాలనీలో భారీ వర్షాలకు గోడ కూలి నాలుగు సంవత్సరాల యశ్వంత్ మృతి చెందాడు. అని మృతితో ప్రగతి డైరెక్టర్ కెవి రమణ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రెండువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా ఉన్నందువలన ప్రజలందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన షెల్టరులో బస చేసిన వారికి ప్రభుత్వమే భోజన సదుపాయాన్ని కూడా అందజేస్తుందని తెలిపారు. గృహాలు దెబ్బతిన్న వారికి ప్రభుత్వం ద్వారా పక్క గృహాలు నిర్మించాలని ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేని వారికి వాటిని అందించుటకు చర్యలు చేపట్టానని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది, వీఆర్వో, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి: తహశీల్దారు

పజాశక్తి -తొట్టంబేడు: తుపాను ప్రభావం ఎక్కువగా ఉంది లోతట్టు ప్రాంతంలో ఉన్న మండల ప్రజలు జాగ్రత్తగా ఉండా లన్నారు. ఆయా గ్రామాలకు సంబంధించిన అధికారులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సమాచార అందించా లని ఎంపీడీవో సుధీర్‌రెడ్డి అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షితమైన ప్రాంతాలకు తరలించాలన్నారు. చిట్టత్తూరు వద్ద ఉన్న కాజు వేను, కార కొల్లు వద్దనున్న కాజు వే పరిశీలించి ఆ మార్గాన వాహనాలు వెళ్లకుండా వాహనదారులకు సూచించారు.అనంతరం రోడ్డు కు అడ్డంగా చెట్లు కొట్టేసి టాక్టర్ ట్రక్కును అడ్డంగా పెట్టించారు. సిఐ విక్రం మండల ప్రజలు జాగ్రత్త గా ఉండాలన్నారు. వాగులు వంకల దగ్గర ప్రయా ణికులకు ఇబ్బందుల కలగకుండా ఉండాలని పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహన దారులు ఆ మార్గానా వెళ్లకుండా వారికి నీటి ఉధృత ఎక్కువగా ఉందని తెలియజేశారు. కొత్త కండ్రిగ అంగన్వాడి కేంద్రం నీట మునిగింది. అంగన్వాడీ కేంద్రానికి

విద్యార్థులు వెళ్లాలంటే నానా అవస్థలు పడాల్సిందే.. పిచ్చాటూరు శ్రీకాళహస్తి ప్రధాన రోడ్డు మార్గానికి ఆనుకొని పాఠశాల భవనం ఉంది. అంగన్వాడి కేంద్రం రోడ్డు కంటే కిందకు ఉండడంతో నీళ్లు చేరాయి. పిచ్చటూరు- శ్రీకాళహస్తి రోడ్డు మార్గంలో కొత్త కండిగ వద్ద కల్వర్టు ను అడ్డగించి ఓ రైతు మట్టితో లేసాడు వర్షాకాలం వస్తే ఆ కల్వర్టు నుంచి నీరు నేరుగా రోడ్డుపైకి వచ్చే ప్రయాణి కులకు ఇబ్బందిగా మారుతోంది. ఈ కార్యమంలో ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలి: కమిషనర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ లో రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎస్ఎల్ఎన్ స్వామి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. క్రీడల్లో ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రత్యేక ప్రతిభావంతులు వికలత్వం ఉందని అధైర్య పడకుండా ముందుకు వెళుతున్నారన్నారు. సంస్థ ఏర్పాటు చేసి ప్రత్యేక ప్రతిభా వంతులకు చేయూత అందించడం అభినందనీయమని తెలిపారు. రెడ్ సంస్థ తరపున ఏ అవసరం వచ్చినా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు అద్దంకి లక్ష్మీ , త్రివిక్రమ్, సుధీర్, రెడ్ సంస్థ సభ్యులు రాజేష్, శ్రీధర్, సుధీర్, రామలింగం, వెంకటేశ్వర్లు , పాల్గొన్నారు.

విద్యార్థుల్లో మనోధైర్యం నింపాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థుల మనసులో మనోధైర్యాన్ని నింపాలని విజయపురం ఎంపీడీవో టి చంద్రమౌళి పేర్కొన్నారు. ప్రపంచ ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవాన్ని పుత్తూరు భవిత కేంద్రంలో ఎంపీడీవో, ఎంఈఓ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయపురం మండల ఎంపీడీవో టి. చంద్రమౌళి మాట్లాడుతూ తల్లి దండ్రులను ఉద్దేశించి.మాట్లాడుతూ విద్యార్థుల పిల్లల్లో మనో ధైర్యాన్ని నింపాలని కోరారు. ప్రతి రోజూ భవిత కేంద్రానికి పిల్లలను తీసుకొచ్చి వారిలో వున్న సామర్థ్యాన్ని పెంచాలని కోరారు. ప్రతిరోజూ పిల్లలు ఫిజియో థెరపీ చేసుకునే విధంగా అవకాశం కల్పిస్తామని తెలిపారు. అనంతరం ఎస్ఎస్ఏ ద్వారా అందించిన టాబ్లెట్ లను పిల్లలకు అందించారు. అనంతరం విజయపురం ఎంపీడీవో చంద్రమౌళి సహకారంతో 30 మంది పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుమల రాజు. బాలసుబ్రమణ్యం. మెయిన్ స్కూల్ హెచ్ఎం మురళీకృష్ణ. సిఆర్పి సిద్దయ్య, ఐఆర్‌టి సూర్య కుమారి, పి ఆనంద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిల్లలకు గ్లాసులు, ప్లేట్లు అందిస్తున్న ఎంపిడివో చంద్రమౌళి

ప్రజా తీర్పును గౌరవిస్తున్నాం: బిఆర్ఎస్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తెలంగాణాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ విజయం సాధించిన సందర్భంగా ఏపీ బిఆర్ఎస్ నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గెలుపు, ఓటములు సర్వసాధారణమని తెలంగాణాలో రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ను ఆదరిం చాయని ఈసారి ప్రజలు మార్పును కోరుకుం టున్నట్లు తెలిపారు. ప్రజాతీర్పును గౌర విస్తున్నట్లు తెలిపారు.

జీవరత్నమ్మ మృతికి టిడిపి నాయకుల సంతాపం

జీవరత్నమ్మ భౌతిక దేహానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మున్సిపాల్టీ 4వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త జనార్దన్ ఆచారి భార్య జీవరత్నమ్మ మృతి పట్ల పుత్తూరు పట్టణ టిడిపి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె భౌతిక దేహా నికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సంతా పం తెలిపిన వారిలో పుత్తూరు పట్టణ టిడిపి అధ్యక్షులు జి జీవ రత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ ధనపాల్, పుత్తూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఏ.ఆనంద్, 4వ వార్డు కౌన్సిలర్ కేశవాచారి, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

స్పందించిన గ్రామ సర్పంచ్...

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: వడమాలపేట మండలంలో ప్రస్తుతం రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఎస్ బి ఆర్ పురం గ్రామపంచాయతీ లోని ఆదిఆంధ్రవాడ వీధులు బురదమయం అయింది. వీధులలో మురుగునీరు ప్రవహిస్తోంది.

రహదారిపై వర్షపు నీటిని తొలగిస్తున్న దృశ్యం

మురుగు కాలువలు సక్రమంగా లేకపోవడం వల్ల వర్షపు నీరు వీధులలో, ఇళ్లలోకి చేరి వీధులు జలమయం అయ్యాయి. వర్షపు నీరు వీధులలో చేరి వెలుపలకు వెళ్లకుండా వీధులు వర్షపు నీటితో నిండిపోయాయి. దీంతో గ్రామస్తులకు అసౌకర్యం ఏర్పడింది. ఆది ఆంధ్రవాడ గ్రామస్తులు చాలాసార్లు గ్రామ పంచాయతీ సిబ్బంది అధికారులకు చెప్పినా ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారు. దీనిపై స్పందించిన గ్రామ సర్పంచ్ మణి రాజు ఆదిఆంధ్రవాడలో ఆదివారం పర్యటించి వర్షపు నీరును బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. జేసీబీతో శుభ్రం చేశారు. దీంతో ఆది ఆంధ్రవాడ కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

జాగ్రత్తతో విద్యుత్ ప్రమాదాలు నివారించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: తుపాన్ వల్ల కురిసే వర్షాలు, గాలులు, వల్ల రైతులకు సంబంధించిన కొందరి కరెంట్ మోటార్లు వర్షపు నీటిలో మునిగి వుంటాయని, స్టార్టర్స్, డబ్బాలు తడిసి వుంటాయని సర్వీసెస్ వైర్స్ డామేజి అవుతాయని, స్తంభాలు పడిపోవచ్చని, వైర్స్ తెగిపోవచ్చని వాటిని ముట్టుకొనే ప్రయత్నం చేయొద్దని విద్యుత్ శాఖ అధికారి పుణ్యకోటి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వైర్ల దగ్గరకు వెళ్లే ప్రయత్నం కాని చేయొద్దని ఆక్వా రైతులు, ఏరియేటర్స్‌ను ముట్టుకుంటే విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం వుందని మీ ఇంటికి సంబంధించిన సర్వీస్ వైర్లని కాని, వాటితో వెలాడే ఇనుప తీగలను కానీ, కరెంట్ స్తంభాలను కానీ, ఇనుప స్తంభాలను కానీ, లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడినా వాటిని ముట్టుకునే ప్రయత్నం చేయొద్దన్నారు. ఇంట్లో నుండి బయటకు వచ్చేటప్పుడు జాగ్రత్తగా వుండాలని, వాహనాలలో వెళ్లేటప్పుడు జాగ్రత్త, తడి చేతులతో ఇంట్లోని స్విచ్ బోర్డులను ముట్టుకోవద్దన్నారు. విద్యుత్ షాక్‌తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, జాగ్రత్తగా వుండాలన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని, ఏదైనా విద్యుత్ సమస్య వుంటే, తీగలు తెగి ఉన్నా పోల్స్ పడిపోయినా వెంటనే మీ లోకల్, లైన్ ఇన్‌స్పెక్టర్స్‌కు కానీ లైన్ మ్యాన్‌కు కానీ, సబ్ స్టేషన్స్‌కు కానీ, ఎఇ దృష్టికి కానీ, 1912 నెంబరుకు కానీ తెలపాలన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి: ఏఈ

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో 17 లే అవుట్ లలో నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశపు హాల్లో గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ కార్యదర్శులు హౌసింగ్ సిబ్బందితో ఇళ్ల నిర్మాణాలతో పాటు పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో హౌసింగ్ పథకంలో 947 ఇల్లు మంజూరు కాగా అందులో కాలనీలో 722 ఇళ్లకు భూమి పూజ చేశారని 602 ఇళ్లు పూర్తి అయ్యాయని తెలిపారు. 120 ఇళు వివిధ దశలలో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని ఇళ్ల వద్ద వ్యక్తిగతంగా నిర్మించు కుంటున్నా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. వీరందరికీ సిమెంట్ తో పాటు బిల్లులను అందించారన్నారు. జగనన్న కాలనీలలో కల్పించిన మౌలిక వసతులపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నిర్మాణాలను బట్టి వారికి బిల్లులను సిమెంటును చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో త్రివిక్రమ్ రావు, సిబ్బంది యుగంధర్, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మాజీ ఎంపీపీ, సింగల్ విండో ఛైర్మన్, సీనియర్ వైసీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం నారాయణ వనంలోని వారి గృహంలో కుటుంబ సభ్యులతో. డిప్యూటీ సీఎం. కళాత్తూరు నారాయణ స్వామి, మంత్రి పెద్దిరెడ్డి, రామచంద్రారెడ్డి. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు సుమన్ కూమార్ కుటుంబ సభ్యులతో కలిసి సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

విశ్వం సైనిక్, నవోదయ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూలులో మిలిటరీ స్కూల్స్ ప్రవేశ పరీక్షకు స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శ్రీరామ్ పురుషోత్తం, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టరు యన్ విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖాధికారి పురుషోత్తం మాట్లాడుతూ విశ్వం విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులకు స్కూల్ సిలబస్ తో పాటు వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ఉత్తమ ఫలితాలను నిస్తున్నందుకు అభినందించారు.

Before the Motor Accident Claims Tribunal-Cum-Additional District Judge of Tirupati
MVOP No.83/2023

1) P.Sakunthala 2) P.Ramakrishnaiah ...Petitioners

Vs

1) Sardar Gugloth & Another ...Respondents

NOTICE TO RESPONDENT NO.1

R1) Sardar Gugloth S/o G.Limba, Flat No.405, Usha Sree Residnecy, S.V.Nagar, Tirupati

పై యాక్సిడెంట్ కేసు నందు 1వ రెస్పాండెంట్ అయిన నీవు Driving License No.DLFAP020262232006 కారు నెం. APO3 BM 6459 అనుకారుకు ఓనరు కమ్ డ్రైవర్‌గా ఉంటున్నావు సదరు కారుతో తేది. 24.05.2020న సా॥ 7 గం॥లకు ఎస్.వి. యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజి మెయిన్ ఎంట్రన్స్ గేటు ముందర, చంద్రగిరి - తిరుపతి మెయిన్ రోడ్ నందు పంచవటి శ్రీనివాసులు తండ్రి పి.రామక్రిష్ణయ్యకు బలమైన గాయాలు చేయగా సదరు పంచవీటి శ్రీనివాసులు గారు 25.5.2020 చనిపోయినారు. సదరు కేసు నందు 1వ రెస్పాండెంట్ అయిన నీ యొక్క హాజరు నిమిత్తం కోర్టువారు తేది. **07.12.2023**కు వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసి నది. లేని యెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.

Hearing Date: 07.12.2023

N.Sreenivasulu Reddy, Advocate, Tirupati
Email: sreenivasulureddy4572@gmail.com
Enroll No. AP/843/2003, Cell: 9490634009

IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE SRIKALAHASTI
A.S. NO. 188 / 2023,
O.S. NO. 144 / 2016
(On the file of Junior Civil Judge, Satyavedu)

Between :
1. S. Dakshana Moorthy
2. S. Anantha Lakshmi
...Appellants / Plaintiffs.

Vs

1. S. Muniyammal
2. N. Nandhagopal ....Respondents / Defendants

1. Take notice that the above case stands postd to 13-12-2023 at 10.30 am in the court of XII Additional District Judge, Srikalahasti for the appearance of the 1st Respondent / Defendant herein to answer th claim of the Appellants / Plaintiffs.

2. The Hon'ble Court had directed the 1st Respondent / Defendant to appear on 13-12-2023 at 10.30 am in the court of XII Additional District Judge, Srikalahasti and file your objection if any for the claim of the Appellants / Plaintiffs.

3. If the Ist Respondents / Defendant fails to attand the court on 13-12-2023 at 10.30am, the matter will be decided exparte and the will proceed with the matter accordingly.

U. LAKSHMANACHARI, B.A., B.L., ADVOCATE.
CELL NO. 9848217205.

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE TIRUPATI
I.A. NO. 57, 58 & 59 / 2023,
O.S. NO. 84 / 2009

S. Sudha .... Plaintiff

Vs

M. Syam Babu and 9 others .....Defendants

DEFENDANT NO. 10

M. Saraswathi, W/o Late . M. Venkata Muni Reddy, D.No. 23-5, Pedda Pakala, Pakala Mandal, Chittoor District.

Notice to Defendant / Respondent No. 10

పై తెలిపిన దావాలో I.A. No's. 57, 58 and 59 / 2023 Petitions లో respondent గా ఉన్నారు. కావున మీకు నోటీసు నిమిత్తం వాయిదా తేది. 14-12-2023 వ తేదికి వేసివున్నారు. కావున మీ హాజరు నిమిత్తం మీకు ఆక్షేపణలు వున్నయెడల మీరు గానీ మీ వకీలు ద్వారా గానీ పై తేదిన హాజరు కావలెను. లేని యెడల పైన తెలిపిన దావాలో కోర్టు వారు మీ పై పరోక్షముగా తీర్మానిచంబడును.

ఇట్లు,
గళ్ళా సుదర్శనరావు,
అడ్వకేటు, తిరుపతి.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ప్రజాశక్తి -రేణిగుంట : తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ మండల అధ్యక్షులు విఆర్ రావణన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద టపాసులు కాలుస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు విఆర్ రావణన్ అభిమానులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంతో గూడూరు పట్టణంలోని గడియారం స్తంభం వద్ద ఆ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి పూల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపు కున్నారు. బాణా సంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పంటా శ్రీనివాసులు రెడ్డి, చిల్లకూరు మండల అధ్యక్షుడు వేమయ్య, బండి భాస్కర్ రెడ్డి, దర్శి నాగ భూషణం, తాజుద్దీన్, గోపి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): తెలంగాణ ఎన్నికలలో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న తరుణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి. తిరుపతి జిల్లాలో పీసీసీ సభ్యులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో తిరుపతి నగర పరిధిలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బాణసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భంగా యార్లపల్లి గోపి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో కూడా కాంగ్రెస్ ప్రత్యా మ్నాయంగా మారి అధికారం చేపట్టడం ఖాయ మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుప్రజ దేవరాజులు, ఎన్ఎస్ యుఐ తిరుపతి అధ్యక్షుడు షేక్ జావిద్, లీగల్ సెల్ అధ్యక్షులు రవి, మైనార్టీ నాయకులు మస్తాన్ బాష , సమీయుల్లా, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, మహిళా నాయకులు తేజవతి, శోభారాణి, నాగరాజ్ యాదవ్, బుల్లెట్ రమేష్, చంద్ర, కుమార్ పాల్గొన్నారు.

తిరుపతి లో సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

కోట : తెలంగాణలో కాంగ్రెస్‌తో ఆ పార్టీ నాయకులు నల్లపరెడ్డి అభిమానులు బాణా సంచా కాల్చి సంబరాలు జరిపారు. కోట లోని నల్లపరెడ్డి గోపాల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళిలు అర్పించిన అభిమానులు అనంతరం బాణా సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

తిరుపతి టౌన్: తిరుపతి నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి , స్వీట్లు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేజవతి . గౌడ్ పేరు చిట్టిబాబు, సుప్రజ దేవరాజుల, ఎన్ఎస్‌యు ఐ తిరుపతి అధ్యక్షుడు షేక్ జావిద్, లీగల్ సెల్ అధ్యక్షులు రవి, మైనార్టీ నాయకులు మస్తాన్ బాష , సమీయుల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, శోభారాణి, పార్టీ నాయకులు నాగరాజ్ యాదవ్, బుల్లెట్ రమేష్, చంద్ర, కుమార్ . రాజా.పాల్గొన్నారు.

Before The I Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 230 / 2023

1. Pallala Subbamma
2. Pallala @ P.Rajasekhar
- Claimants

Vs

1. P. Koteswara Rao @ Koti and 2 others - Respondents

Notice to 1st Respondent

P.Koteswara Rao @ Koti S/o **Venkata Reddy,** Driver of the TATA XENON bearing No.TN-18-P-9429, Residing at D.No.1-25, Raju Gunta, Kannavaram, Sathyavedu, Chittoor District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే13-12-2023దికి** వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వేనాటి చంద్రశేఖర రెడ్డి, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి XII అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి కోర్టులో
A.S.NO. 190 / 2023

పసల సుమతి మరియు వగైరా ...అప్పిలెంట్స్

మరియు

గుమ్మిడిపూడి దశరథాచారి మరియు వగైరా ....రెస్పాండెంట్స్

To R4 గుమ్మిడిపూడి వరుణ్ కుమార్, S/o లేట్ జి. సత్యనారాయణ, డోర్ నెం. 8-364, పి.యన్. రోడ్, కొత్తపేట, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.

నోటీసు

ఇందుమూలముగాపైకేసు నందు నాలుగవ రెస్పాండెంట్ అయిన నీకు తెలియజేయడం ఏమనగా పై కేసు A.S.NO. 190 / 2023 నందు మీ హాజరు కోరుతూ వాయిదా18-12-2023న కలదు. కావున నీవు గానీ, నీ అనుమతి పొందిన ప్లీడరు గానీ 18-12-2023న ఉదయం 10.30 గం॥లకు హాజరై ఏదేని ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని పక్షమున నీ పరోక్షమున కేసు తీర్మానించబుడునని తెలియజేయడమైనది.

ఇట్లు,
సి. వెంకటస్వామి,
అప్పిలెంటు తరపు న్యాయవాది, శ్రీకాళహస్తి.

మహారాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.A.NO. 777 / 2023, O.S.NO. 122 / 2014

సోమిశెట్టి వెంకటేశ్వర్లు ...పిటిషనర్

మరియు

తోట సుబ్బరత్నమ్మ మరియు వగైరా ....రెస్పాండెంట్స్

నోటీసు

To R2 తోట చిన్నబత్తెయ్య, S/o లేట్ శ్రీనివాసులు, డోర్ నెం. 10/57, సాలిపేట, శ్రీకాళహస్తి, తిరుపతి జిల్లా.

ఇందుమూలముగా I.A.NO. 777 / 2023 లో రెండవ ప్రతివాది అయిన నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషను నందు నీవు నోటీసు తీసుకొనక కాలయాపన చేస్తున్నందు వలన కోర్టు ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా నీకు తెలియజేయడం ఏమనగా పై పిటిషన్‌లో నీ హాజరు మరియు అభ్యంతరాలు కోరుతూ 22-12-2023న వాయిదా వేయడమైనది. కావున నీవు గానీ నీ తరపున లాయరు గానీ 22-12-2023 ఉదయం 10.30 గం॥లకు పై తెలిపిన కోర్టు నందు హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కానిచో మీ పరోక్షమున పిటిషను తీర్మానించడునని తెలియజేయమైనది.

ఇట్లు,
సి. వెంకటస్వామి, అడ్వకేట్,
పిటిషనరు తరపు న్యాయవాది, శ్రీకాళహస్తి.